


# గోదారమ్మకు కార్తీక హారతి

www.aksharamtelugudaily.com


సుఫల

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం, 10 డిసెంబర్ 2023 పేజీలు : 10




- అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని
- కొత్తగూడెం నియోజకవర్గ చరిత్రలో 26,547 భారీ రికార్డు మెజార్టీ కూనంనేని సాంబశివరావు సొంతం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో అడుగు పెట్టడంతో హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు

# కూనంనేని సాంబశివరావు అనే నేను..

కొత్తగూడెం నియోజకవర్గ చరిత్రలో 26,547 భారీ రికార్డు మెజార్టీ కూనంనేని సాంబశివరావు రికార్డు సృష్టించారు. కాగా ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత మూడో అసెంబ్లీ మొదటి సమావేశం శనివారం ఉదయం ప్రారంభమైంది. ఈ సమావేశంలో కాంగ్రెస్, టిజెఎస్ మిత్రపక్షాలు బలపర్చిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను రాష్ట్ర శాసనసభ లో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణం చేయించారు. శాసభ సభ్యునిగా ఎన్నికైన కూనంనేని ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేస్తూ కూనంనేని సాంబశివరావు అనే నేను సభ నియమాలకు కట్టుబడి ఉంటానని, వాటిని అనుసరిస్తూ సభ మర్యాదను, సంప్రదాయాలను పాటిస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని అసెంబ్లీ సాక్షిగా ప్రమాణం చేశారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో అడుగు పెట్టడంతో కొత్తగూడెం నియోజకవర్గంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ కూనంనేని కి శుభాకాంక్షలు తెలిపారు.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్

## రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం

# రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంపు

- పథకం అమలు వల్ల నిరుపేద వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అమలు
- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం /అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చింది. ఇందులో కీలకమైంది రాజీవ్ ఆరోగ్యశ్రీ . రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం వల్ల పేదలందరికి ఉచితంగా కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం రామవరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం 10 లక్షలకు పెంపు, రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ప్రయాణ మహాలక్ష్మి పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. శనివారం నుండి అమల్లోకి వస్తుందని చెప్పారు. ఈ పథకం అమలు వల్ల నిరుపేద వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి మిగతా2 లో..

## తెలంగాణలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే

# కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



పెద్దపల్లి ప్రతినిధి / అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో పారి శ్రామిక ఐటీ రంగాలను మరింత బలోపేతం చేస్తా మని, రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పిం చటమే ధ్యేయంగా చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ,శాసన సభ వ్యవహారాల శాఖ మిగతా2 లో..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / అక్షరం న్యూస్ : రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి హెూదాలో తొలిసారి ఉమ్మడి జిల్లా పర్యటనకు వస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి రానున్నారు. జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ముగ్గురితో పాటు ఉభయజిల్లాల కాంగ్రెస్ ఎంఎల్ఏలు కూడా వెంట ఉండనున్నారు.



2లో..



# నేడు మంత్రి పొంగులేటి జిల్లాకు రాక

- మంత్రి
- హెూదాలో తొలిసారి
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి



# కూనంనేని సాంబశివరావు అనే నేను..

(మొదటి పేజీ తరువాయి)

కాగా కూనంనేని సాంబశివరావు సీపీఐ కొత్తగూడెం టౌన్ కార్యదర్శిగా ,కొత్తగూడెం డివిజన్ కార్యదర్శిగా 1986 వరకు పని చేసి కొత్తగూడెం ప్రజల మదిలో నిలిచారు. అనంతరం 1987 నుండి 1992 వరకు కొత్తగూడెం ఎంపిపిగా పనిచేసి ఆయన అప్పటి సుజాతనగర్ అసెంబ్లీ స్థానం నుంచి 1999 మరియు 2004లో ఎమ్మెల్యే గ పోటీచేసిన కూనంనేని స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. గెలుపు ఓటములు సహజం అనే సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మిన కూనంనేని ఎప్పుడు ఓడిపోయానని కుంగి పోలేదు ,ఎల్లప్పుడూ ప్రజాపక్షా న నిలబడి పోరాటాలు చేస్తునే ఉన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన రెట్టింపు ఉత్సహంతో ఎన్నికల్లో పోటీచేసిన కూనంనేని 2009లో జరిగిన ఎన్నికల్లో అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పై పోటీ చేసి గెలుపొందారు. అనంతరం మరలా 2023 నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ,టిజెఎస్ మిత్రపక్షాల కూటమిలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ టికెట్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కు దక్కడంతో నియోజకవర్గ ఎన్నిక రసవత్తరంగా మారింది. కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా మరియు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం సీపీఐ అభ్యర్థి గా కూనంనేని మధ్య జరిగిన ట్రయాంగిల్ ఫైట్ లో కూనంనేని నేని సాంబశివరావు కొత్తగూడెం నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని 26,547ఓట్ల భారీ మెజార్టీ రికార్డును సొంతం చేసుకున్నారు.

# మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ప్రారంభం



**- మహిళల్లో మహానందం. ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభంపై హర్షాతిరేకాలు**

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలలో ఉచిత బస్సు పథకం ఒకటి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 09 / అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కోలువుదీరిన ప్రభుత్వం రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలలో రెండింటి నా అమలుకు శనివారం శ్రీకారం చుట్టడం జరిగింది. ఆరాంఘర్ చౌరస్తా వద్ద ప్రారంభించిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్%--%1 డిపో టీమ్, గవర్నమెంట్ రెసిడెన్షియల్ హై స్కూల్ హెడ్ మినిస్ట్రిస్ పి.భార్గవి, హైదరాబాద్%--%1 డీఎంలు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించింది. దీంతో మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో ప్రతి రోజు ప్రయాణించే పేద, మధ్య తరగతి మహిళలకు ఇది వరం లాంటిదని కుటుంబంపై ఆర్థిక భారం పడకుండా ఎంతో ఉపశమనం కలిగిస్తుందని కనీసం 1500%--%2 వేల వరకు ఆదా అవుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన రెండు రోజుల్లోనే ఈ పథకం అమలు చేయడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలందరికి మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెడుతున్నారు. ఈ పథకం ట్రాన్స్ జండర్స్‌కు కూడా అమలు అవుతుంది. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మాత్రమే ఈ ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుంది. ఇక నగరంలో ఆర్డీనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో ఉచితంగా ప్రయాణించవచ్చు. వారం రోజుల వరకు ఎలాంటి గుర్తింపు కార్డు లేకుండా ప్రయాణించే అవకాశం ఉండగా వారం రోజుల తరువాత ఆధార్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును చూయించాల్సి ఉంటుంది. ఇలాంటి పథకం పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని హర్షనీయమని మైలార్‌దేవ్‌పల్లి నివాసి కోమాకుల సంధ్య, మార్కెండేయనగర్ నివాసి కోట లక్ష్మిలు హర్షం వ్యక్తం చేశారు.

# గోదారమ్మకు కార్తీక హారతి



**భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం/ డిసెంబర్ 9 /అక్షరం న్యూస్ :** కార్తీక ద్వాదశి సందర్భంగా శ్రీసీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో గోదారమ్మకు పవిత్ర నదీ హారతి ఇచ్చారు. ప్రధాన ఆలయం నుండి శ్రీ స్వామివారి పాదుకలను మేళతాలాలు, మంగళ వాయుద్యాలు, వేద మంత్రాల నడుమ గోదావరి తీరానికి తీసుకుని వచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గోదారమ్మకు పసుపు కుంకుమలు అందజేసి ప్రత్యేక హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంపు

(మొదటి పేజీ తరువాయి)



వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. మన జిల్లాలో 9 ప్రభుత్వ, 4 ప్రైవేట్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి జిల్లాలో 2,93,806 మంది అర్హులున్నారని చెప్పారు. 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం వల్ల లబ్ధిదారులకు ఆరోగ్య పరంగా చాలా ఉపయోగకర మవుతుందని చెప్పారు. జిల్లాలో 5 ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, మున్సిపల్ ఛైర్మన్ సీతాలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా శిరీష, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డా కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పొంగులేటి జిల్లాకు రాక

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఖమ్మం కొత్తగూడెం భద్రాచలం నియోజక వర్గాల్లో వీరి పర్యటన కొనసాగుతుంది. ఈ పర్యటనను విజయవంతం చేయాలని పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అభిమానులను పాల్గొనాలని కోరారు.

# తెలంగాణలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)



శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. శ్రీధర్ బాబుకు పోర్టు ఫోలియోలు ఖరారు చేసిన తర్వాత ఆయన మాట్లా డుతూ.. గతంలో యూపీఏ ప్రభుత్వం ప్రకటిం చిన ఐటీఐఆర్ రివిజన్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరు పనున్నట్లు ఆయన తెలిపారు.

ఫార్మాసిటీని నెలకొల్పే విష యంలోనూ ప్రజల అభి ప్రాయాలను పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసు కోనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

అన్ని అంశాలపై శాసన సభలో చక్కటి చర్చ జరిగేలా చర్యలు తీసు కుంటామని వివరించారు.

## ఎమ్మెల్యేగా విజయ రమణారావు ప్రమాణస్వీకారం



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 9 అక్షరం న్యూస్:** పెద్దపల్లి శాసనసభ్యులుగా ఎన్నికైన చింతకుంట విజయ రమణారావు శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రోటీమ్ స్పీకర్ గా ఉన్న అక్బరుద్దీన్ ఓవైసీ ఎమ్మెల్యే విజయ రమణారావు చే ప్రమాణ స్వీకారం చేయించారు. 2009లో తెలుగు దేశం పార్టీ తరఫున విజయ రమణారావు ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2014లో తెలుగుదేశం పార్టీ నుండి, 2018 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే గా బరిలో నిలిచిన విజయ రమణారావు సమీప బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి పై 50వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. రెండవసారి పెద్దపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేపట్టిన విజయ రమణారావును నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు.

## నేడు పెద్దపల్లికి ఎమ్మెల్యే విజయ రమణారావు

### - భారీగా స్వాగత ఏర్పాట్లు



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 9 అక్షరం న్యూస్:** పెద్దపల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో విజయం సాధించిన చింతకుంట విజయరమణ రావు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో శనివారం పెద్దపల్లి శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం రోజున మ్నొదటి సారిగా పెద్దపల్లికి విచ్చేస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలికి, భారీ విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించేందుకు పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో విజయ రమణారావు కు స్వాగతం పలకడంతో పాటు అక్కడినుండే బైక్ ర్యాలీ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ స్వాగత ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, విజ్ఞన్న అభిమానులు మరియు తదితరులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం పెద్దపల్లి నియోజకవర్గానికి వస్తున్న విజయరమణారావుకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు.

## మదర్ థెరిస్సాలో మూడు రోజుల వర్క్ షాప్



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 9 అక్షరం న్యూస్:** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో డాటా బేస్ డిజైన్ అండ్ ప్రోగ్రామింగ్ విత్ ఎస్ క్యూ ఎల్ అను అంశంపై మూడు రోజులపాటు వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్క్ షాప్ రిసోర్స్ పర్సన్ ఎండి. జునైద్ మాట్లాడుతూ వర్క్ షాప్ కి సంబంధించి అత్యాధునిక లాబొరేటరీస్ సౌకర్యాలు కల్పించబడ్డాయని ప్రిన్సిపల్ మరియు మేనేజ్మెంట్ యొక్క అంకితభావం విద్యార్థుల యొక్క ఉన్నతికి కృషి చేస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్, డైరెక్టర్ ఏ.నవత, ప్రిన్సిపల్ డాక్టర్. టి. శ్రీనివాస్, ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, అకౌంట్స్ ఆఫీసర్ పి .పవన్ కుమార్ మరియు వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకుల, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రధాత సోనియమ్మ



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 9 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని కునారం కూడలిలో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ జన్మదిన వేడుకలను అంబరాన్నంటిన సంబరంగా యువ కాంగ్రెస్ నాయకులు గుజ్జుల.కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు 77 సంవత్సరాల సోనియమ్మ పుట్టిన రోజు కేక్ కట్ చేసి, అందరికి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గుజ్జుల.కుమార్ మాట్లాడుతూ నేటి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజకంగా, అందరి సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు ప్రజలలో ఆనందాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వములో నిజమైన తెలంగాణ వచ్చిందన్న భావం ఈనాటి సోనియమ్మ జన్మదిన వేడుకలలో రెండు గ్యారెంటీలను అమలు చేయడం ద్వారా ఋజువైందని చెప్పారు.మరో యువ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జవ్వాజి.రాజేష్ మట్లాడుతూ రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న మాట ఇచ్చిన ప్రకారం "పాలకులుగా కాకుండా సేవకులుగా" సుపరిపాలన దిశగా సోనియమ్మ పుట్టినరోజు కానుకగా ప్రజాక్షేత్రంలో తెలంగాణ మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వారి ఆర్థిక స్వాతంత్రానికి తోడ్పడుతుందని అన్నారు.యువత నైపుణ్యాలు పెంపొందించుకొని ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందేలా నేటి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సోనియాగాంధి ప్రధాని పదవిని కూడా త్యాగం చేసిన ధీరవనితగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు చేసిన ఘనత సోనియమ్మకే చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డొంకెనరవి,మల్లికార్జున్,%ణఝా% మూర్తి,సంపత్,ఆంజనేయరావు,సతీష్,మల్లయ్య,ప్రభాకర్ రెడ్డి,గోపాల్ రావు, శ్రీనివాసరావు,వెంకట్రావు తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## తెలంగాణ తల్లి, త్యాగశీలి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 9 అక్షరం న్యూస్:** శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఆమెకి శుభాకాంక్షలు తెలియజేసి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి తెలంగాణ ప్రజలు ఆమె రుణం తీర్చుకున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గజనవేన సదయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి మునీర్, జిల్లా కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దేవేందర్ యాదవ్, ఎనగంటి రవి, మాజీ ఎంపిటిసిలు బంగారి రమేష్, జనగామ రవి, రానవేన శ్రీనివాస్, క్రాంతి కుమార్, ఎనగంటి నవీన్, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎండి రహీమ్ ఖాన్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మేడి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోలి సుధాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు, ఆశాడపు సురేష్, బందెల శ్రీనివాస్, తిప్పనవేన సుమన్, గరిగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల గ్రామంలో సోనియా గాంధీ జన్మదిన సంబరాలు





**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 9 అక్షరం న్యూస్:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ బాణసంచా కాల్చుతూ కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి లంక సదయ్య మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బ%శీ%డ వర్గాలకు సమన్యాయ దిశగా ఉంటుందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను తొలి సంతకంతోనే అమలు చేసిందని సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళా సాధికారత దిశగారాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కొనసాగించవచ్చని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం 10 లక్షలకు పెంచడం జరిగిందని రాష్ట్రంలోని పేదలందరికీ ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. మిగతా నాలుగు గ్యారెంటీలను దఫలవారీగా 100 రోజుల లోపు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంక రాజేశ్వరి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాసర్ల సాగర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి మరియు వార్డు సభ్యులు పంజాల ప్రియాంక సురేష్, ఓదెలు, సురేష్,రాజిరెడ్డి, సురేష్, నగేష్, మల్లారెడ్డి, వీరన్న, రాజిరెడ్డి, రమేష్, మోడెమ్ శ్రీను, మాదవరావు, హన్మంత రెడ్డి, శ్రీధర్ రెడ్డి జ్ఞానేంద్ర చారి, మహిళా సంఘాలు మరియు గ్రామప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 09 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 77 వ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి సీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం రోజునే తెలంగాణ ప్రకటన వచ్చిందని పేర్కొన్నారు ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేసి ఇచ్చారని అన్నారు తెలంగాణ ఇచ్చిన నిజమైన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు అమరవీరుల త్యాగం కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు 2009 డిసెంబర్ 9న అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రక్రియ మొదలు పెట్టింది ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎన్ని రాజకీయ ఒడిదొడుకులు ఎదుర్కొన్నా రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సిసెల్ స్టేట్ కన్వీనర్ పెర్క సంతోష్ ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు కొమ్ము అభిలాస్ యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్ మాజీ వైస్ ఎంపిపి డీసీసీ ఉపాధ్యక్షుడు కట్కూరి సుధాకర్ రెడ్డి సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ మాజీ సర్పంచ్ చంద శంకర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జడల రాజు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు అరగొండ రాజ్ కుమార్ చిటవేన వినోద్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు తాడూరి శ్రీమాన్ మాజీ ఉపసర్పంచ్ ఓదెల శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సూత్రపు పరమేష్ మిట్టపెల్లి శ్రీకాంత్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిటవెన మోహన్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుకుర్ భాయ్ యూత్ గ్రామ శాఖ ముద్దుల ప్రశాంత్ గ్రామ శాఖ అధ్యక్షుడు సలేంద్ర అశోక్ ఒడుసుల పరుశురాం పిన్ రెడ్డి సుధాకర్ రెడ్డి,మ్యాడగొని శ్రీనివాస్ పొగాకుల సదయ్య రమేష్ వంగ కొమురయ్య పిడుగు రాజారాం బొడ్డుపల్లి అశోక్ రొడ్డ రామ్మూర్తి బాలసాని కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసి ప్రాణం పోసింది సోనియా గాంధీ

**- కాంగ్రెస్ శ్రేణుల మధ్య సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 09 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు స్థానిక జెండా చౌరస్తా వద్ద సోనియా గాంధీ జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్య మరియు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 1200 మంది అమరుల త్యాగాన్ని గుర్తించి తెలంగాణ ఏర్పాటు చేసి ప్రాణం పోసింది సోనియా గాంధీ అని ఆరోజు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కిందని అయినా కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో నియంత పరిపాలన కొనసాగించిన ఘనత కేసీఆర్ కి దక్కిందని వారన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారం కు రావడానికి సోనియాగాంధీ గారు ఆరు గారెంటీ పథకాలను ప్రవేశపెట్టి మళ్లీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి తీసుకువచ్చారని అందులో భాగంగా నేడు సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని రెండు పథకాలను మహిళలకు ఉచిత బస్ సౌకర్యం మరియు ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి పది లక్షల వరకు ప్రవేశపెట్టారు రాబోవు కాలంలో పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే విజయరమణారావు ఆధ్వర్యంలో పెద్దపెల్లి అభివృద్ధి పథంలో పోవడానికి కార్యకర్తలు కృషిచేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు నూగిళ్ల మల్లయ్య తూముల సుభాష్ కొమిరిశెట్టి శ్రీకాంత్ ఎరుకల రమేష్ పాగాల శ్రీకాంత్ భూతగడ్డ సంపత్ కుమార్ యాదవ్ మరియు కాంగ్రెస్ నాయకులు రేగుంట అశోక్ గౌడ్ సయ్యద్ మస్రత్ చిట్టేటి శ్రీనివాసరెడ్డి బొడ్డుపల్లి శ్రీనివాస్ దొడ్డుపల్లి జగదీష్ నాంసాని శ్రీనివాస్ తూముల మహేష్ భాస్కర్ నల్లగొండ కుమార్ గుర్రాల రాజు ఆడెపుసత్యం రేగుంట సురేష్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈర్ల స్వరూప కొలిపాక సుజాత ఉమా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్న ఉద్యమకారులు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 9 అక్షరం న్యూస్ :** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తెచ్చిన సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేస్తూ స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎంపీటీసీ జనగామ రవి మాట్లాడుతూ ప్రగతి భవన్ గడీలు బద్దలు కొట్టడం, ప్రజా దర్బార్ నిర్వహించడం, తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమకారులు మీద పెట్టిన కేసులన్నీ బేషరతుగా ఎత్తివేతలకు నిర్ణయం తీసుకోవడం ద్వారా రాబోయే కాలంలో ప్రజా పాలన వస్తుందని నమ్మకం ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి డాక్టర్ జనగామ రవి, పాలకని కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 09 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణం క్రిస్టియన్ కాలనీలోని పులిపాక అబ్రహం నివాస ప్రాంగణంలో ముందస్తు క్రిస్మస్ వేడుకను శనివారం గాడ్స్ చర్చి వారు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా దేశ స్వేచ్ఛ సంపాదకీయుడు పాస్టర్ పల్లె శాంతిరాజు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో వెలివేయబడిన వ్యక్తులను క్రీస్తు తన ప్రేమతో అక్కున చేర్చుకున్నాడన్నారు అందరిని ఒకేలా ప్రేమించే నిష్పాక్షపాతి అని అయన అందరికి ప్రభువని తెలిపారు ఈ క్రిస్మస్ పండుగ వాతావరణంలో బీదల అవసరాలు తీర్చాలని పిలుపునిచ్చారు రుచిత వినూత్న క్రైస్తవ గీతాలు ఆలపించారు కార్యక్రమంలో క్రైస్తవ మహిళలకు ట్రాన్స్ జెండర్స్ కి వస్త్రాల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏరియా పెద్దలు శ్రీమాను పల్లె అశోక్ పులిపాక ఆశకిరణ్ పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను విస్మరిస్తే.. ప్రజల గొంతుకగా నిలుస్తాం...

**- పెద్దపల్లి బీఎస్పీ ఇన్చార్జ్ దాసరి ఉష**



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 9 అక్షరం న్యూస్:** పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది నేడు పెద్దపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన చింతకుంట విజయ రమణారావు కి బీఎస్పి పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి ఉష శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లా బీఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రధానంగా ప్రజలకు కావలసిన కొన్ని అంశాలను వివరించారు.

**బీఎస్పీ ప్రధానమైన డిమాండ్స్..**

పెద్దపల్లి నియోజకవర్గనీ ఇండస్ట్రియల్ ఏరియా గా ఏర్పాటుచేసి లిచిన్నకుటీర పరిశ్రమలతోలి మహిళలోకానికి,యువకులకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. విచ్చలవిడిగా గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంటే యువత మద్యానికి బానిసై చెడు మార్గాలకు దారితీస్తున్నందున లిఅనుమతి లేని మద్యం దుకాణాలను, బెల్ట్ షాపులనులి నిర్మూలించాలన్నారు. అక్రమ మట్టి దందాలు, ఇసుక మాఫియా చేసిన నాయకులను ఆధారాలతో బయట పెట్టాలన్నారు . ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామ పరిధిలో ఉన్న అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినటువంటి లిబౌద్ధస్తూపాన్నిలి పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రమైనప్పటికీ పెద్దపల్లి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలోకి బస్సు వెళ్లలేని పరిస్థితి ఉన్నందున పెద్దపల్లిలో లిబస్సు డిపో ఏర్పాటులి చేసి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం అందు బాటులో ఉండేలా చూడాలన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే అధికారాన్ని ఇచ్చింది ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించేలా పాలన ఉండాలన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన నాయకులను ప్రశ్నించే హక్కు కూడ వుందన్నారు. అన్యాయం, అవినీతి ఎక్కడ జరిగినా ముందు వరుసలో బహుజన్ సమాజ్ పార్టీ ఉండి ప్రజల శ్రేయస్సు కోసం అలుపెరుగని పోరాట%శీ% చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న గౌడ్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామీల్ల శారద, పెద్దపల్లి మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపెల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయినీ రంజిత్, సుల్తానాబాద్ మండల కోశాధికారి ఆల్లేపు చంద్రశేఖర్, అసెంబ్లీ మాజీ అధ్యక్షులు బొంకూరి సాగర్, మాజీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బొంకురీ అన్వేష్, బీఎస్పీ నాయకులు ఎండి సొహెల్, రమేశ్, రిట్టం ప్రశాంత్, శ్రావణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక వెసులుబాటుకు మహాలక్ష్మి పథకం

**- ఖమ్మం నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించడంతో మహిళలకు ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ గారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ%శీ% నేడు ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ఉచిత ఆర్టీసి బస్సులో జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలతో కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల నరేంద్ర కమర్తపు మురళి రాఫీద ముస్తఫా సిటీ మాజీ లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అశ్రిఫ్ స్వరూప రాణి పుష్ప సుజాత గౌసియ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## రేపు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి రాక




**వరంగల్ జిల్లా /పరకాల నియోజకవర్గం /గీసుకొండ మండలం/అక్షరం న్యూస్ :** తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో పరకాల శాసన సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ముందుగా రేవూరి ప్రకాష్ రెడ్డి గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామిలి వారిని మరియు పరకాల లికుంకుమేశ్వర స్వామి దేవాలయంలోలి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో ఎల్ఐసి ఆఫీస్ నుంచి పరకాల బస్టాండ్ వరకు భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించబడును. కావున ఈ యొక్క విజయోత్సవ ర్యాలీ ని పరకాల నియోజకవర్గం అన్ని మండలాల నాయకులు గ్రామాల ప్రస్తుత మాజీ ప్రజా ప్రతినిధులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలు మరియు నియోజవర్గ ప్రజలు పాల్గొనాలని విజయవంతం చేయగలరు.

# ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లకు సన్మానం



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 9 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుసటి రోజునే 6గ్యారంటీ లలో మొదటి రెండు అమలుకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో లో అందులో మొదటి ది మహిళల కు బస్సులో ఉచిత ప్రయాణం పథకం అమలు చేసిన శుభసాందర్భంగా పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామం లో యువజన కాంగ్రెస్ నాయకులు కందుల అశోక్ పటేల్ ఆధ్వర్యంలో ఆర్టిసి డ్రైవర్ కండక్టర్లలను శాలువ లతో సత్కరించారు అనంతరం ప్రయాణికులకు స్వీట్ల పంపిణి చేసి పూల తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతు ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు అని ఇది ప్రజా ప్రభుత్వం అని అన్నారు భవిష్యత్తు లో మిగిలిన హామీలు నెరవేర్చుతూ ముందుకు సాగుతాం అని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చంద శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కీర్తి హరీష్ , సుద్దాల సతీష్, పాల శ్రీను, బెజ్జల అశోక్, గంధం అనిత, చంద అరుణ, గుమ్మడి రాజమణి,మార్క లక్ష్మి, గంధం సరోజన, కీర్తి లావణ్య బర్ల అరుణ, సావిత్రి తదితరులు పాలుగోన్నారు.

# సోనియమ్మ ఆశీస్సులతో సంక్షేమ పాలన

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు స్వర్ణకుమారి
- పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి
- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో అధినేత్రి సోనియా జన్మదిన వేడుకలు.



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 9/ అక్షరం న్యూస్:** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆశీస్సులతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి పొంగులేటి క్యాంప్ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి అన్నారు. సోనియా జన్మదినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొంగులేటి శీనన్న కు ఉన్న జనాదరణను చూసి కీలక మూడు శాఖలు కేటాయించడం హర్షణీయం అని అన్నారు. బీఆర్ ఎస్ పాలనలో జిల్లాకు ఉన్న ఒక్క మంత్రి పోయి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు రావడం గొప్ప మార్పు అని తెలిపారు. పొంగులేటి సారథ్యంలో జిల్లా సమగ్రాభివృద్ధి చెంది రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి గుమ్మా రోశయ్య కొంగర జ్యోతిర్మయి మద్ది కిషోర్ రెడ్డి అజ్మీరా అశోక్ నాయక్ ఏనుగు వెంకట రెడ్డి కీసర పద్మజా రెడ్డి కళా రెడ్డి కొత్తపల్లి సరిత తదితరులు పాల్గొన్నారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో జీళ్ళచెరువు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి సోనియాగాంధీకి అభినందనలు తెలిపారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో 148మెట్లకు మొట్టుకో కొబ్బరికాయ చొప్పున కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకంటే ముందుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందుకు, పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి భారీ మెజారిటీతో గెలిచినందుకు, మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రత్యేకంగా పూజలు చేశారు. అర్చకులుచైర్మన్ ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు.

# నుస్తులపూర్ చౌరస్తాలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 09 (అక్షరం న్యూస్):**

తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ చౌరస్తాలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తిమ్మాపూర్ మండలం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిధి గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్య దినం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమిచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సోనియా గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలకు సైతం లెక్కచే యకుండా ప్రాణ త్యాగం చేసిన కుటుంబం అన్నారు.ప్రభుత్వ ఏర్పాటు ఆరంభంలోనే మహాలక్ష్మి ఉచిత బస్ ప్రయాణించుటకు మహిళలకు ఏర్పాటు చేయటంపై తెలంగాణ వ్యాప్తంగా మహిళలు హర్షం వక్తపరుస్తున్నారని అన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు జరిగిన శుభవేళ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరొక్కసారి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ /చిగురుమామిడి/ డిసెంబర్ 09 (అక్షరం న్యూస్):** చిగురుమామిడి మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిటిసి గీకురు రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి, జెడ్పిటిసి రవీందర్ తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ ఇచ్చిన తల్లిగా రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాల తర్వాత ఆమె జన్మదిన సందర్భంగా తెలంగాణలో ఉండిపోయనటువంటి దొరల గడిల పాలనాకు చరమగీతంపాడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినదని అన్నారు. సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు అయినటువంటి మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ కింద పథకలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల రవీందర్, అధికార ప్రతినిది దాసరి ప్రవీణ్, బీసీ సెల్ అధ్యక్షులు పొన్నం సంపత్, కిసాన్ సెల్ అధ్యక్షులు కాంతల మహిపాల్ రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అందే పరశు రాములు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు స్వప్న, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఓరుగంటి భారతి దేవి, మాజీ ఎంపిటిసి బుర్ర శివ లీల, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి యాదగిరి, ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల రమేష్, చిన్నముల్కనూరు ఇందుర్తి రామంచ లంబాడి పల్లె బొమ్మనాపెల్లి ఉల్లంపెల్లి సుందరగిరి గాగిరెడ్డిపల్లి ఓగులాపూర్ ముదిమణిక్యం గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ గౌడ్, చింతపుల నరేందర్, నరాల రాజయ్య, కానవేణి శివ, , ఏంద్రా అనిల్, ఎనగందుల లక్ష్మణ్, మాచమళ్ళ రమణయ్య ఎండీ కూతుభోద్దీన్ మరియు కూతురు మల్లారెడ్డి, , పీచు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ఠాగూర్ నరేందర్ సింగ్,బొమ్మగోని పరశురాం, గుజ్జుల తిరుమల్ రెడ్డి, కోనేటి రాములు, గట్టు శ్రీనివాస్, కాక తిరుపతి, కవంపల్లి సంజీవ్, బోయిన సురేష్, యువజన కార్యకర్తలు శివకుమార్, రఘు బాబు, వర్కుల సంతోశ్, బోయిని వంశీ, మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 09(అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేయించారు ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో ఉద్యమకారులు ప్రాణ త్యాగాలు చేసుకోవడం చూసి మనసు చలించిపోయి తెలంగాణ ఇచ్చి ప్రాణదాత అయిందని అన్నారు ఈ నేపథ్యంలో తెలంగాణ సాధించిన తర్వాత తొలిసారిగా ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులపై ఉక్కు పాదం మోపి అనేకమైనటువంటి ఇబ్బందుల గురి చేశాడని తెలంగాణ ఉద్యమకారులను పక్కకు పెట్టి తెలంగాణ ద్రోహులతో రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు ఏలాడని ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమ ద్రోహి కోసం అనేక పోరాటాలు చేయడం చూసిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రావాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యమకారులను స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు అదేవిధంగా పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం మొదలగునవి అమలు చేస్తానని మాట ఇవ్వడంతో ముకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి గెలిపించుకోవడం జరిగిందని దానికి అనుగుణంగానే రేవంత్ రెడ్డి సీఎం అయినా నేపథ్యంలోఉద్యమకారుల పై పెట్టిన కేసులన్నీ తీసివేస్తానని చెప్పడం చాలా శుభ పరిణామం అని అన్నారు అదేవిధంగా నూతనంగా అయినా సీఎం రేవంత్ రెడ్డికి పెద్దపల్లి ఎమ్మెల్యే గా విజయం సాధించిన చింతకుంట విజయ రమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా సోనియా గాంధీ చెప్పిన విధంగా ఉద్యమకారులంతా ఏకధాటిపై ఉండి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి రాహుల్ గాంధీని ప్రధాని కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ముద్దమల్ల రమేష్ ఎండి సర్వర్ జంగా కొమురయ్య యాదవ్ సామ రాజేందర్ రాజిరెడ్డి పరిపాటి రమణారెడ్డి పెద్దిరెడ్డి రమణా రెడ్డి చింతకుంట వెంకటరెడ్డి గుంటి చేరాలు రమేష్ అనుకూరి పురుషోత్తం రెడ్డి పలకల కరుణాకర్ రెడ్డి పలకల దయాకర్ రెడ్డి మాచర్ల రవీందర్ అలుగువెల్లి రవీందర్ రెడ్డి మద్దూరు మొండయ్య మల్లేష్ పెద్దిరెడ్డి రాజిరెడ్డి తీగల మల్లయ్య పిల్లి రాజయ్య కొమురయ్య సుద్దాల మల్లేష్ మొగిలి గెల్లు రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు

- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం.
- ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచుతూ అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టారు.





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 09 (అక్షరం న్యూస్):**

తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను శనివారం వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించి కోడె మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ముందు భాగంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. సోనియా గాంధీకి గిఫ్టుగా తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కట్టబెట్టారని పేర్కొన్నారు. వారి జన్మదిన సందర్భంగా ఆరు గ్యారెంటీలో రెండు గ్యారెంటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారని తెలిపారు. అందులో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచుతూ అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టారని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కూడా అధికారంకి రాబోతుందని ఆకాంక్షించారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సారథ్యంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి కౌన్సిలర్లు బింగి మహేష్, వంగల దివ్య శ్రీనివాస్ నాయకులు కూరగాయల కొమురయ్య, పుల్కం రాజు, పాత సత్యలక్ష్మి, సూగూరి లక్ష్మి, చిలుక రమేష్, పులి రాంబాబు గౌడ్, పీర్ మహమ్మద్, కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, వస్తాదు కృష్ణ గౌడ్, కోయల్ కార్ మస్తాన్, నాగుల విష్ణు, కోలాకాని రాజు, తోట రాజు, తోటలహరి, బొజ్జ భారతి, అక్కన పెల్లి నరేష్, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, కూర దేవయ్య, అబ్దుల్ రజాక్, దండుగుల తిరుపతి, కోయినేని శ్రీనివాస్, అరుణ్ తేజ చారి, నాగుల మహేష్, లింగంపల్లి కిరణ్, గంటల ప్రకాష్, సాబీర్, కుతాడి రాజేశం, సిరిగిరి శ్రీకాంత్, బొందిలా మహేష్, మహాదేవుని అంజయ్య, మండే రాజు, దాడి మల్లేశం,వలి, మర్రిపల్లి రాజు, ఆటో లింగం లతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం

**కరీంనగర్ /చిగురుమామిడి/ డిసెంబర్ 09 (అక్షరం న్యూస్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణంలో ప్రారంభించిన సందర్భంగా, చిగురు మామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు భారతి దేవి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## మహిళలు చైతన్యవంతులు కావాలి

**- హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సెమినార్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :** మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహనతో చైతన్యవంతంగా మహిళలు తయారు కావాలని ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి కోరారు. శనివారం నాడు పట్టణంలోని రాజుపేట సెంటర్లో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు.ఈ సెమినర్లో లో ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీత లక్ష్మి,జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి మాట్లాడుతూ మహిళల పై హింస రోజురోజుకీ పెరుగుతోంది . నవంబర్ 25 వ తారీకు నుంచి డిసెంబర్ 10 వరకు హింస పై సెమినార్లు జరుగుతాయి .మహిళల పై దాడులు ,హత్యచారలు , హత్యలు విపరీతంగా పెరుగుతూనే ఉన్నాయి .మహిళల పై దాడులు అరికట్టే దానిలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర కమిటీ మోడీ విఫలమయ్యారు కొత్తగా తెలంగాణ ముఖ్య మంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి మహిళలపై జరుగుతున్న హత్యలు , అత్యాచారాలు అరికట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి ని ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో జి రాధా, కె రమణ, ఎస్ కే చోటమ్మ, డి కనక శ్రీ, పి మంగమ్మ, పి లక్ష్మీకాంత, సిహెచ్ ఐమావతి ,రాధా శ్రీదేవి, చుక్కమ్మ ,ఇంద్రజ, సీత ,నాగలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అన్ని దానాల్లో రక్తదానం ఎంతో గోప్పది



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 09 / అక్షరం న్యూస్ :** అన్నిదానాల్లో రక్తదానం ఎంతో గోప్పదని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్లో సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకోని డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కస్తూరి నరేందర్ ముఖ్య అతిధిగా హాజరై రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం ఎంతో గోప్పదన్నారు. ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సాయికిరణ్‌రెడ్డి, కిట్టు, శ్రీనివాస్‌రెడ్డి, ఖలీద్, సాయి, రాజశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, లక్ష్మినారాయణ, ముత్యాలు, జితేందర్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు



**డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ నాయక త్వంలో నియోజకవర్గం మరింత ఆదర్శవంతంగా మారుతుందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుదోళ్ల శ్రీరాములు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం గడ్డపై 4వసారి ఎమ్మెల్యేగా టి.ప్రకాష్‌గౌడ్ విజయం సాధించడంతో శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. విజయం సాధిస్తే దైవదర్శం చేసుకోని మొక్కులు చెల్లించుకుంటామని మొక్కుకున్నట్లు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 4వసారి భారీ మెజార్టీతో గెలవడంతో శనివారం నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి స్వామి వారిని దర్శించుకోని తమ మొక్కులు చెల్లించుకున్నామన్నారు. ప్రజా సంక్షేమానికి పాటు నాయకుడు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఎప్పుడు ప్రజల్లో ఉంటూ మరింత సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ పూజల్లో నాయకులు రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్వి ఇంచార్జి శ్రావణ్, ఏర్పుల కుమార్, సంఘం శ్రీకాంత్, తదితరులున్నారు.

# సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటికరణను అడ్డుకుంటాం

**- సింగరేణి కార్మికులందరికి సొంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలం 20 లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తాం**

**- పెర్క్స్ మీద ఇన్ కమ్ టాక్స్ యాజమాన్యంచే కట్టిస్తాం**

**- ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 9/అక్షరం న్యూస్:** ఆర్జీవన్ జీడికే 11 ఇంక్లైన్ గని వద్ద ఆర్ జి-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో పిట్ సెక్రెటరీ గాదె సంపత్ అధ్యక్షత న ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ ప్రసాద్ సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి మనుగడ సాధించాలంటే ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో కార్మికుల పక్షాన పోరాడే సంఘం ఐఎన్ టియుసి నే గెలిపించాలని అదే విధంగా కార్మికుల సొంత ఇంటి కల నెరవేరలన్న,పెర్క్స్ మీద ఇన్ కమ్ టాక్స్ మాఫీ కావాలన్న,కొత్త బొగ్గు గనుల ప్రారంభించి నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న కార్మికుల పక్షాన నిరంతరం పోరాడే సంఘం ఐ ఎన్ టి యు సి కి అవకాశం ఇవ్వాలని కోరారు. గత 9 ఏళ్లలో టీబీజీకేఎస్ కార్మికులకు ఎన్నో రకాలుగా వేదించిందని వారు కార్మికులకు చేసింది ఎం లేదని వారితో విసుగు చెందిన ఎన్నో వేల మంది కార్మికులు సింగరేణి వ్యాప్తంగా ఐ ఎన్ టి యు సి లో జాయిన్ అవుతున్నారని. గతంలో ఐఎన్టియుసి గెలిచినప్పుడు నూతన బొగ్గు గనుల ప్రారంభించిందని, గ్రూప్ గ్రాడ్యుటి స్కీమ్ తెచ్చి ఎన్నో వేల కార్మికులకు మేలు చేశామని అంతే కాకుండా అక్టోబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఇక్కడ సింగరేణి కార్మికులతో ఒక గంట పాటు మాట్లాడి వారి సమస్యలను తెల్సుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చారని,కానీ గడిచిన 10 ఏళ్లలో కెసిఆర్ ఒక సింగరేణి నాయకునితో కానీ కార్మికులతో కానీ మాట్లాడిన పాపాన పోలేదని అందుకే సమస్త తెలంగాణ లోకం కెసిఆర్ ను గద్దె దింపారనిముఖ్యంగా సింగరేణి కోల్ బెల్ట్ వ్యాప్తంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను చిత్తుగా ఓడించారని అందుకు గాను కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా ఈ నెల 27 న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గడియారం గుర్తు పై ఓటు వేసి ఐఎన్టియుసి ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి,సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి,సెంట్రల్ క్యాంపెనింగ్ చైర్మన్ వికాస్ కుమార్ యాదవ్,సెంట్రల్ డెప్యూటీ జనరల్ సెక్రెటరీలు దేవులపల్లి రాజేందర్,అరేపల్లి శ్రీనివాస్,మైనింగ్ స్టాఫ్ ఇంఛార్జి సమయ్య యాదవ్, బ్రాంచ్ నాయకులు ఎదులాపురం శ్రీనివాస్, జగన్మోహన్,సాగర్,నాగరాజు,అన్వేష్,అల్లావుద్దీన్, వెంకటస్వామి,పృత్వీరాజ్,సంపత్,వెంకటేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కల్పవృక్ష నారసింహునికి 108 దివ్య క్షేత్రాల జలాలతో సహస్ర కలశాభిషేకం

**- కల్పవృక్ష నారసింహునికి ముడుపులు కడుతున్న భక్తులు.**

**- సాధారణ ప్రజానీకంతో పాటు వీఐపీలు సైతం క్యూ కడుతున్న వైనం.**

**- జయహో నారసింహా జయ జయహో నారసింహా అంటూ భద్రాద్రి పురవీధుల్లో ఘనంగా 108 దివ్య దేశాలనుండి తెచ్చిన కళశాలతో శోభయాత్ర...ఇదంతా మా పూర్వజన్మ సుకృతం...డా.కృష్ణ చైతన్య స్వామి.....**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :** శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో నిర్మించిన గో- గోవింద కల్పవృక్ష నారసింహ సాల గ్రామ ప్రారంభోత్సవ వేడుకలలో భాగంగా ఈరోజు 108 దివ్య దేశాల నుండి సేకరించిన జలాలతో నారసింహునికి సహస్ర కళశాభిషేకం చేయడం జరిగినది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ సుమారు 750 సంవత్సరాల క్రితం సాక్షాత్తు ఆ లక్ష్మీనరసింహుడే ప్రసాదించిన కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి కల్పవృక్ష నరసింహశాల గ్రామానికి సుమారు 32 రోజులపాటు 108 దివ్య దేశాలలో సేకరించిన జలాలతో అభిషేకం చేసి లోక క్షేమం కొరకు మహాలక్ష్మి హోమాన్ని, సుదర్శన హోమాన్ని లక్ష్మీనారసింహ హోమాన్ని నిర్వహించడం జరిగినదని అన్నారు.ప్రతినిత్యం సుదూర ప్రాంతాల నుండి ఎంతోమంది సాధారణ ప్రజానీకంతో పాటు విఐపీలు సైతం కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ దర్శనార్థం ప్రతినిత్యం భద్రాచలం వస్తుంటారని అందరికీ అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరూ దర్శించుకునే విధంగా కల్పవృక్షాన్ని కామదేనువుని ఒకే దగ్గర దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసామని అందులో భాగంగానే ఈరోజు కల్ప వృక్ష నారసింహ దర్శనానికి వచ్చిన భక్తులకు నరసింహ సాలగ్రామ తీర్థం తో పాటు నరసింహ రక్షను కూడా అందజేసినట్లు తెలియజేశారు. అంతేకాకుండా ఎంతోమంది భక్తులు నారసింహ సాల గ్రామానికి ముడుపులు కట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి వేదపండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుని గెటప్‌లో ప్రమాణ స్వీకారం





**- కార్మికులకు రక్షణగా ఉంటా. -రాజ్ ఠాకూర్**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 9/అక్షరం న్యూస్:** హైదరాబాద్ లోని అసెంబ్లీలో శనివారం జరిగిన ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారంలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సింగరేణి కార్మికుడిగా దుస్తులు ధరించి,తలకు హెల్మెట్,తట్ట చెమ్మస్ తో అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని వారికి రక్షణగా ఉంటానని అన్నారు. రామగుండం నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు హామీలను అమలు చేసామని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు ఉచిత వైద్యం చేసుకునే అవకాశం కల్పించాలమని అన్నారు.





# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కోహెడ/సిద్దిపేట,డిసెంబర్ 09(అక్షరం న్యూస్):** కోహెడ మండల కేంద్రంలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం ను పార్టీ శ్రేణులు అభిమానులతో కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య మాట్లాడుతూ దశాబ్దాల కల... మా నీళ్ళు, మా నిధులు, మా నియామకాలు మాకేనంటూ నినదిస్తూ ఆత్మ గౌరవం కోసం తపిస్తున్న బిడ్డల పోరాటాలను గుర్తించి రాష్ట్ర ఏర్పాటుకు ముందుకు వచ్చిన తల్లి సోనియా గాంధ అని తెలంగాణ ప్రభుత్వం సోనియా గాంధీ జన్మదిన%శీ% సందర్భంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, జిల్లా కార్యదర్శి బండిపెల్లి



నారాయణ గౌడ్, వరికోలు ఎంపీటీసీ బోయినీ నిర్మల జయరాజ్, నకిరేకొమ్ముల సర్పంచ్ వెల్దంది సతీశ్, తంగల్లపల్లి ఉప సర్పంచ్ తడిసిన నారాయణ రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, కురెళ్ళ వార్డు సభ్యులు గాజుల రవీందర్,మాజీ సర్పంచ్ లు.. గౌరిట్యాల లక్ష్మణ్,.భీం రెడ్డి మల్లా రెడ్డి, దొమ్మాట జగన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బోయిని అశోక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు భీం రెడ్డి తిరుపతి రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది శంకర్, ఉపాధ్యక్షుడు గూడ స్వామి, ప్రధాన కార్యదర్శి మంద దయాకర్,మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ అంకూస్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, నంగూనురి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ పార్టీ నియజకవర్గ అధ్యక్షుడు బీనవేని రాకేశ్, గాడిచర్ల సంపత్ కుమార్, ఏళ్ళబోయిన శ్రీకాంత్ తదతరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌ను అభినందించిన కాంగ్రెస్ శ్రేణులు

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 9/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి శనివారం రాష్ట్ర అసెంబ్లీలో శాసనసభ్యులుగా ప్రమాణం స్వీకారం చేసిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను హైదరాబాదులో కలిసి శాలువాతో సన్మానించి అభినందించిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో నాయకులు దిటి బాలరాజ్,పెంచాల తిరుపతి, కార్పొరేటర్ మహంకాళి స్వామి,జనగామ శ్రీనివాస్, ఉల్లంగుల రమేష్,సాగి సంతోష్ రావు,ఐలయ్య తదితరులు పాల్గోన్నారు.



## సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం

**- నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 9 :** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలకు శ్రీకారం చుట్టారని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా అన్నారు.శనివారం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందిరా పాల్గొని సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి సోనియాగాంధీకి జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు. ఉచిత బస్సులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియగాంధీ ఋణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకంతో డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ప్రజలకు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోనియ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి సంతకం చేయడం జరిగిందని తెలిపారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మొదటగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని నేటి నుండి ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.అదేవిదంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచి పేద,మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అమలు పరచడం జరుగుతుందని తెలిపారు.మిగత నాలుగు గ్యారంటీలను 100 రోజుల్లో పూర్తి చేసి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాసన్ పల్లి లింగాజీ, గాదే మహేందర్ రెడ్డి, గాదే రమేష్ , మినుముల యాదవ రెడ్డి,తుమ్మ విజయమేరీ,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, పార్టీ అధికార ప్రతినిధి జీడికంటి రాజకుమార్, జడ్పిటిసి కాంటెస్ట్ మాజీ అభ్యర్థి బోనాసి క్రాంతి కుమార్, స్టేషన్ఘన్పూర్ నియోజ కవర్గ నాయకులు మంద రమేష్, నీలం యువరాజ్, మండల నాయకులు తోటకూరి రమేష్, అయిత జయరాములు, కొలిపాక మల్లేష్, గుగులోతు కొము రెల్లి,అంజి రెడ్డి,పృథ్వీ, సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, ఎంపిటిసిలు పెర్నె ఉష రవి,రచ్చ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సీతక్క

**- ములుగు ప్రజలకు, రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సీతక్క**



**మహబూబాబాద్ /కొత్తగూడ /డిసెంబర్ 09/అక్షరం న్యూస్:** ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ ఒక ఆదివాసి గిరిజన కోయ బిడ్డను అయిన నాకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో పంచాయితీ రాజ్,శిశు సంక్షేమ శాఖల మంత్రి గా అవకాశం కల్పించిన ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు,నన్ను ఆదరించి అక్కున చేర్చుకొని ఎన్ని ప్రలోభాలు పెట్టిన ములు గు ప్రజలు చెక్కు చెదరకుండా 3 సార్లు ఎమ్మెల్యే గా గెలిపించి న ములుగు ప్రజలకు జీవితాం తం రుణపడి ఉంటానని ఎన్నో కష్ట నష్టాలను ఓర్చి అధికార ము లేకున్నా నా గెలుపు కోసం నిరంతరం పని చేసిన నా కాంగ్రె స్ పార్టీ కుటుంబ సభ్యుల కు నా అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు,ఈ ప్రాంత అభి వృద్ధికి కృషి చేస్తానని నాపైన పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయ కుండా నిరంతరం ప్రజా సేవలో కొనసాగుతానని తెలియజేశారు.

## జెడ్పీ చైర్మన్ పాగాలకు ఘన నివాళులు



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 9:** జనగామ జిల్లా కేంద్రంలో జెడ్పీ కార్యలయం నందు ఇటీవల జెడ్పీ చైర్మన్, జనగాం జిల్లా అధ్యక్షులుపాగల సంపంత్ రెడ్డి, హఠాత్మరణం చెందగా శనివారం జెడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బోల్లం అజయ్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన స్మృతులను స్మరించుకున్నారు, అనంతరం జడ్పిటిసి బొల్లం అజయ్ మాట్లాడుతూ ఆయన స్వగ్రామం రాజవరం నందు వారి సేవలకు , ఉద్యమం స్ఫూర్తి కి కీర్తిగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్నరు. ఈ నెల 12 న జెడ్పీటీసీ ల అధ్వర్యంలో సంస్మరణ సభ ఏర్పాటు చేస్తున్నట్టు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీలు గుడి వంశీధర్ రెడ్డి, బేబీ శ్రీనివాస్, శ్రీనివాస్ ,సత్తెమ్మ, దీపిక మహేందర్ రెడ్డి, జెడ్పీ సీఈఓ శ్రీ అనిల్ జెడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 09 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టి తెలంగాణ ప్రజలు ఆమె రుణం తీర్చుకున్నారని తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొలం మల్లేష్ యాదవ్ అన్నారు..శనివారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల అంజయ్య గౌడ్, కొమ్మెర మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## నేడు బైక్ ర్యాలీ విజయవంతం చేయండి



**ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 09 (అక్షరం న్యూస్ ):** ప్రియతమ నాయకుడు చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారిగా నియోజకవర్గం విచ్చేస్తున్న విజయ రమణారావు కి విజ్ఞన్నకి భారీ ఎత్తున బైక్ ర్యాలీ ఉదయం 10 గంటలకు గర్రెపల్లి నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తున్నాం కావున మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ ఎంపీటీసీలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొనాలని తెలియజేశారు.

# కార్మిక సమస్యల పరిష్కారం కోసం కడదాకా పోరాడుతాం

**- అమరుల ఆశయాలు సాధిస్తాం- అంకిత భావంతో పనిచేస్తాం.**

**- జిడికే వన్,టూఏ,ఏరియా వర్క్ షాప్ లలో జరిగిన గేట్ మీటింగ్ లలో ఏఐటీయూసీ నాయకుల ఉద్ఘాటన.**






**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 9/అక్షరం న్యూస్:** సింగరేణి లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కడదాకా పోరాడుతామని, అమరుల ఆశయాలు సాధిస్తూ అంకిత భావంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకత్వం పని చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజకుమార్,ఉప ప్రధాన కార్యదర్శులు ముస్కె సమ్మయ్య,మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపెల్లి స్వామి,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు పేర్కొన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ ఇంక్లయిన్, టూఏ ఇంక్లయిన్, ఏరియా వర్క్ షాప్ లలో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గత పది సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికేఎస్ యూనియన్ కార్మికులకు చేసిందేమీ లేదని,హక్కులుసాదించిందేమి లేదని వారు అన్నారు.యాజమాన్యం కు తొత్తుగా, సర్కారు అడుగులకు మడుగులొత్తుతూ కార్మిక వర్గానికి ద్రోహం చేసిందని వారు విమర్శించారు.గ్రూప్ తగాదాలకు,లంచగొండితనానికి పాల్పడిందని వారు ఆరోపించారు.ఐఎన్టీయుసి కూడా ఇన్నాళ్ళూ నిద్రపోయి ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే ప్రగల్భాలు పలుకుతున్నారని,వారు కూడా కేవలం సర్కారు సంఘం గా మిగిలి పోతారని,కానీ ఏఐటీయూసీ నిరంతరం కార్మికుల మధ్యనే ఉంటూ ప్రతి నిత్యం కార్మికుల సేవకే అంకితమై పోరాడిందన్నారు.గెలిచినప్పుడు మరింత బాధ్యతగా కంపెనీ రక్షణ కోసం, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పాటుపడి, అవసరమైతే సమ్మెలు చేసి కూడా త్యాగపూరిత ఉద్యమాలు చేసిన చరిత్ర ఏఐటియుసి కి ఉందని, అందుకే ఈసారి గుర్తింపు సంఘం గా పక్కా ఓటు చుక్క గుర్తు కే ఓటు వేసి ఎన్నుకోవాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశాల్లో ఏఐటియుసి నాయకులు సంకే అశోక్,పెర్క మహేందర్, ఎం.ఏ.గౌస్, బోగ సతీష్ బాబు,మానాల శ్రీనివాస్, పి.నాగేందర్, కారంపూడి వెంకన్న, బలుసు రవి, దొంత సాయన్న,కే. శ్రీనివాస రావు, ఆకునూరి శంకరయ్య, గొడిశల నరేశ్, ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేశ్, గన్నెర్ల చెంద్రయ్య, సిర్ర మల్లికార్జున్, సంపత్ రావు, దేవేందర్ రెడ్డి, క్రిష్ణ, పెరుమాండ్ల రమేష్ గౌడ్, ఎర్రవెల్లి రాజేశ్వరరావు, పెర్క రమేష్, మడ్డి కిరణ్, ఎర్రగొల్ల చేరాలు, పడాల కనకరాజు, బూడిద మల్లేశ్, బుర్ర భాస్కర్, ఎ.రాజలింగయ్య, గంగారపు చంద్రయ్య, సిరిసిల్ల మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి సింగరేణి మానిఫెస్టో 6 గ్యారెంటీలు అద్భుతం





**- సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్టియుసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.**

**- కార్మిక లోకానికి ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి పిలుపు**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 9/అక్షరం న్యూస్:** హైదరాబాద్ లోని ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి నివాసంలో శనివారం ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ వారితో భేటీ అయ్యారు.ఐ ఎన్ టి యు సి సింగరేణి మానిఫెస్టో,6 గ్యారెంటీల గురించి వివరించగా వాటిని పరిశీలించిన సంజీవరెడ్డి మానిఫెస్టో,6 గ్యారెంటీలు చాలా అద్భుతం గా ఉన్నాయని. ఎట్టి పరిస్థితుల్లో ఐ ఎన్ టి యు సి గడియారం గుర్తు పై పోటీ చేస్తుంది అని కార్మిక లోకం కార్మిక హక్కుల కోసం పోరాడే దేశం లోనే అత్యధిక సభ్యత్వం ఉన్న ఐ ఎన్ టి యు సి ను అన్ని ఏరియా లలో భారీ మెజారిటీ తో గెలిపించాలని,తెలంగాణ లో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు ఐ ఎన్ టి యు సి కి ఉంటాయని ఒక స్పష్టమైన హామీ ఇచ్చారు.అంతే కాకుండా ఈ నెల 20 వ తేదీన కోల్ బెల్ట్ పర్యటన కి వస్తున్నాను అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి ఆర్ డి చంద్ర శేఖర్,సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీద ఐఎన్టియుసి సింగరేణి ఎన్నికల మేనిఫెస్టో విడుదల







**- కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు ఐఎన్టియుసి కి ఉంటాయి.**
**- ఈ నెల 27 న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టియుసి ను భారీ మెజారిటీ తో గెలిపించండి.**
**- తెలంగాణ ఐటి,పరిశ్రమల,శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 9/అక్షరం న్యూస్:** హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ ఐటి పరిశ్రమల,శాసన సభ వ్యవహారాల మంత్రి గా నియమితులైన దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 27 న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ఐఎన్టియుసి మానిఫెస్టోను తెలంగాణ ఐటీ పరిశ్రమల,శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఇక్కడ సింగరేణి కార్మికులతో ఒక గంట పాటు మాట్లాడి వారి సమస్యలను తెల్సుకుని పెద్దపల్లి భాహిరంగ సభలో వాటి పరిష్కారానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చారని,ఈ నెల 20 వ తేదీన ఐ ఎన్ టి యు సి జాతీయకార్యదర్శి డాక్టర్ జి సంజీవ రెడ్డి కోల్ బెల్ట్ లో పర్యటన విజయవంతం చేయాలని,కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు ఐ ఎన్ టి యు సి కి ఉంటాయని కోల్ బెల్ట్ వ్యాప్తంగా సింగరేణి కార్మికులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను భారీ మెజారిటీ తో గెలిపించినందుకు యావత్ కార్మిక లోకానికి కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తి తో ఈ నెల 27 న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఐ ఎన్ టి యు సి ను అన్ని ఏరియాలలో భారీ మెజారిటీ తో గెలిపించాలని డా జి సంజీవ రెడ్డి రెడ్డి నాయత్వములో అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్ర ఎనర్జీ మంత్రి భట్టి విక్రమార్క నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కరించటంలో ఎల్లపుడూ ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్,జాతీయ కార్యదర్శి ఆర్ డి చంద్ర శేఖర్,సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికల్లో టీఎన్టీయూసీని బలపరచండి

**- ఎంకె బోస్ రాష్ట్ర అధ్యక్షులు, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) విజ్ఞప్తి**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 9/అక్షరం న్యూస్:** సింగరేణిలో ఈ నెల 27న జరుగనున్న ఎన్నికలలో టిఎన్టియుసి,రాష్ట్ర అధ్యక్షులు ఏం కే, బోస్ ఆదేశాల మేరకు సింగరేణి కాలేరీస్ లేబర్ యూనియన్ ఎలక్షన్లో పోటీ చేయనున్నట్లు శనివారం హైదరాబాదులో జరిగిన సమావేశంలో ఎం కె బోస్,మని రామ్ సింగ్ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఎడుకోండలు,గద్దల నారాయణ సింగరేణి కాల్ రిస్ టిఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

కార్మికులు టిఎన్టియుసి,సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కు పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని, యూనియన్ ని గెలిపించాలని కోరారు.గతంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ నందమూరి తారక రామారావు పరుగు పందెం పెట్టి 30నుంచి 40 వేల వరకు ఉద్యోగాలు ఇచ్చినటువంటి ఘనత ఎన్టీ రామారావు కే దక్కిందన్నారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మొట్టమొదటిగా 7 ఎల్ ఇ పి, బొగ్గుబాయిలో దిగి ఆక్సిడెంట్ లో చనిపోయిన వారికి ఐదు లక్షల ఎక్స్ క్రేసియా ఇచ్చినటువంటి గొప్ప నాయకుడన్నారు.సింగరేణిలో మొట్టమొదటిసారిగా లాభాల బోనస్ 10శాతం చేసినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి టిఎన్టిసి పార్లమెంట్ అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు సింగరేణి కాంగ్రెస్ లేబర్ యూనియన్ కోశాధికారి అండ్ టిఎన్టియుసి అండ్ ఆఫీస్ ఇన్చార్జి,కంది చంద్రయ్య పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్,చిట్యాల అశ్విని రాష్ట్ర మహిళా కార్యదర్శి, బెక్కం వీరేందర్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, కీసరి రాజకుమార్ పెద్దపల్లి యూత్ నాయకులు, తుంగపిండి కిరణ్ కుమార్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, రామగిరి రాజేశ్వరి టౌన్ టిడిపి కార్యదర్శి, బండారి స్రవంతి పెద్దపల్లి పార్లమెంట్ మహిళా నాయకురాలు, సుందిళ్ల స్వామి తెలుగుదేశం పార్టీ టౌన్ ఎస్సీ సెల్, బండారి రాజకుమార్ టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అనే నేను...



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/డిసెంబర్ 9/ అక్షరం న్యూస్:** శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం,విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని,సమగ్రతను కాపాడుతానని,నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వర్తిస్తానని,భయం గానీ, పక్షపాతం గానీ,రాగద్వేషాలు గానీ లేకుండా రాజ్యాంగాన్ని, శాసనాలను అనుసరించి ప్రజలందరికీ న్యాయం చేకూరుస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని శనివారం అసెంబ్లీలో మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు.

## ఘనంగా సోనియా గాంధీ 77 వ జన్మదిన వేడుకలు..



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :** జిల్లా డిసిసి అధ్యక్షులు పోదేం వీరయ్య ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సీ సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్.. భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని రోగులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేసిన నాయకులు..కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి చింతిరాల రవికుమార్ మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు పథకం అమలు చేయడం చాలా సంతోషకరమని అలాగే నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు సైతం త్వరలోనే అమలులోకి వచ్చి తెలంగాణ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోగాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా జిల్లా కార్యదర్శి పందాల సరిత,మైనార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు హసీనా వసీమా,మరియు బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణి కుమారి,జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పౌల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీలతో నాయకుల సంబరాలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 9 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలోని మహాలక్ష్మి పథకాన్ని శనివారం సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సందర్భంగా మండలంలోని ముల్కనూర్ గ్రామంలో హుస్నాబాద్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గజ్జల సురేష్ ఆధ్వర్యంలో మహిళలు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్జల సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మహిళలను నిర్లక్ష్యం చేశాయని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సాధికారత దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, డబ్బా శంకర్, బొల్లంపల్లి కాంతారావు, అంబాల రాజ్ కుమార్, బొల్లి సుమన్ ఉన్నారు.